28న తిరువన్నామలైకి ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో నుంచి తిరువన్నామలైకు ఈనెల 28న ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డీఎం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 6:45, 7.15, 8.30 గంటలకు సప్తగిరి ఎక్స్ప్రెస్, ఉదయం 10.30, 11.30 గంటలకు అల్ట్రా డీలక్స్ బస్సులు తిరువన్నామలైకు అందుబాటులో ఉంటాయని ఆయన చెప్పారు. సప్తగిరి ఎక్స్ప్రెస్ కు రాను పోను చార్జీ రూ.350 కాగా, అల్ట్రా డీలక్స్ రూ.425 చెల్లించాల్సి ఉంటుందనీ, ఓపిఆర్ఎస్ లో రిజర్వేషన్ చేసుకోవచ్చని సూచించారు.

నిద్రించడానికి స్థలం లేక మురుగుకాల్వ గట్టుపై పడుకుని మృతిచెందిన ఘటన

కూతురు వైద్యం కోసం వచ్చి...

కడతేరిన తండ్రి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

కూతురు వైద్యం కోసం వెళ్లి తండ్రి కడతేరిన ఘటన మంగళవారం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో వెలుగు చూసింది. బాధితుల కథనం మేరకు..తొట్టంబేడు మండలం దిగువసాంబయ్యపాలెంకు చెందిన చల్లారెడ్డి(55) తన కూతురు పోలమ్మకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించేందుకు సోమవారం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి వచ్చాడు. రాత్రి సమయంలో మగవారు ఆసుపత్రిలో నిద్రించకూడదన్న నిబంధన ఉండటంతో చల్లారెడ్డిని సెక్యూరిటీ సిబ్బంది బయటకు పంపేశారు. దీంతో చల్లారెడ్డి చేసేదేమీ లేక ఆసుపత్రి గేటు వద్ద ఉన్న డ్రైనేజీ కల్వర్టుపై పడుకుని నిద్రపోయాడు. అయితే గాఢ నిద్రలో ఉన్న చల్లారెడ్డి ప్రమాదవశాత్తు మురుగుకాలువలో పడిపోయాడు. ఆ సమయంలో నిద్రమత్తులోంచి తేరుకునే లోపే ప్రాణాలు కోల్పోయాడు. మంగళవారం ఉదయం కుటుంబ సభ్యులు చల్లారెడ్డి కోసం వెతుకుతుండగా గేట్ వద్ద కల్వర్టు పక్కనే చెప్పులను గుర్తించారు. మురుగు కాలువలో పడి ఉంటాడన్న అనుమానంతో వెతికి చూడగా చల్లారెడ్డి విగతజీవిగా పడివుండటాన్ని గుర్తించారు. స్థానికుల సాయంతో చల్లారెడ్డి మృతదేహాన్ని బయటకు తీయగా మతుని బార్య, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. అయితే ఆసుపత్రికి వచ్చే రోగి బంధువులు విశ్రాంతి తీసుకునేందుకు నిర్మించిన విశ్రాంతి గదులను గత ఆర్నెళ్ల కాలంగా వాడకపోవడం కారణంగానే ఇలాంటి ప్రమాదం జరిగిందని చల్లారెడ్డి బంధువులు ఆరోపించారు. అయితే ఈ ఘటనపై తమకెలాంటి ఫిర్యాదు అందలేదని టూటౌన్ పోలీసులు తెలిపారు.

అంగన్వాడీల అణచివేత అప్రజాస్వామికం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

తమ న్యాయపరమైన డిమాండ్ల సాధనకై రోడ్డెక్కిన అంగన్వాడీలను ఉక్కుపాదంతో అణచివేయడం అప్రజాస్వామికమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అంగేరి పుల్లయ్య అన్నారు. అంగన్వాడీల అరెస్టులు, నిర్భంధాలను వ్యతిరేకిస్తూ మంగళవారం సీఐటీయూ, అనుబంధ సంఘాల నాయకులు స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలిపారు. పుల్లయ్య మాట్లాడుతూ నిరసన తెలిపే స్వేచ్ఛను జగన్ ప్రభుత్వం హరిస్తోందని మండిపడ్డారు. అంగన్వాడీలను అరెస్టు చేసే క్రమంలో మహిళా పోలీసులు కాకుండా పురుష పోలీసులు జులుం ప్రదర్శించడం హేయమైన చర్యని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు వారికి ఇచ్చిన హామీలపై స్పందించని జగన్ అంగన్వాడీల పట్ల కర్కసంగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. ఒక చేత్తో కేంద్రం ఆమోదించిన మహిళా రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో స్వాగతించిన జగన్ ప్రభుత్వం మరో చేత్తో అంగన్వాడీ మహిళలపై ఉక్కుపాదం మోపి తమ దమనకాండను బయట పెట్టిందని విమర్శించారు. ఇప్పటికైనా జగన్ ప్రభుత్వం స్పందించి అంగన్వాడీలకు ఇతర రాష్ట్రాల కన్నా మెరుగైన వేతనాలు, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. గంధం మణి, పెనగడం గురవయ్య, కుమార్, గురునాధం, ఈశ్వరయ్య, రాజా, ప్రసాద్, నాగరాజమ్మ, శివ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు టౌన్‌లో... అంగన్‌వాడీల నిర్బంధాన్ని నాయకులు జోగి శివకుమార్, బివి రమణయ్య, ఎస్.సురేష్, పామంజి మణి, అడపాల ప్రసాద్, ధారా కోటేశ్వరరావు, బి.చంద్రయ్య ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం మొండివైఖరిని విడనాడి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు.

అంగన్‌వాడీల నిర్బంధంపై సిఐటియు ఆధ్వర్యంలో శ్రీకాళహస్తిలో నిరసన

తిరుపతి కలెక్టరేట్ ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న విద్యార్థులు

విద్యా రంగ సమస్యలు పరిష్కరించండి

కలెక్టరేట్ ఎదుట ఎస్ఎఫ్ఐ నిరసన

ప్రజాశక్తి - తిరుచానూరు

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు "ఛలో కలెక్టరేట్" కార్యక్రమం మంగళవారం జరిగింది. తిరుపతి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి మాట్లాడుతూ నేటి ధరలకు అనుగుణంగా హాస్టల్ మెస్ చార్జీలు మూడువేల రూపాయలకు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని, గత నాలుగు సంవత్సరాలుగా విద్యార్థులు ఆందోళన చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్యన్నారు. తక్షణమే ప్రభుత్వ వసతి గహాలు లో సౌకర్యాల మెరుగుకు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర యూనివర్శిటీల స్వయం ప్రతిపత్తిని హరించి వేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి పీజీ ప్రవేశ పరీక్షతో పాటు డిగ్రీ ఆన్లైన్ విధానంను తీసుకుని వచ్చి విద్యార్థులు తాము చదవాలనుకున్న కోర్సు, కోరుకున్న ప్రాంతాల్లో రాకపోవడంతో అనేక మంది విద్యార్థులు చదువులకు స్వస్తి చెప్పడం లేదా వేరే రాష్ట్రాల కు వెళ్ళి చదువుకోవడం చేస్తున్నారని, అందుకు ఉదాహరణే గత మూడు సంవత్సరాలుగా మన రాష్ట్రంలో డిగ్రీ, పి.జి కోర్సుల్లో అడ్మిషన్లు గణనీయంగా తగ్గాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిఓ 77 ను రద్దు చేసి ఉన్నత చదువులు చదివే అర్హులైన ప్రతి పేద విద్యార్థి కి విద్యా దీవెన, వసతి దీవెన పథకాలను వర్తింపజేయాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జాయింట్ కలెక్టర్ డి.కె.బాలాజీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అక్బర్, నాయకులు హెచ్.శివ, వెంకటేష్, పునీత్, శివ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ధ్వజావరోహణంతో ముగింపు

భక్తుల సంఖ్య, హుండీ ఆదాయం 'సాధారణం'

అధికమాసంలో ఈ ఏడాది వచ్చిన బ్రహ్మోత్సవాల్లో 'సాలకట్ల' సాధారణంగా ముగిసింది.. ఎక్కువగా తమిళనాడు, తిరుమల, తిరుపతి భక్తులతోనే ప్రముఖ సేవ అయిన గరుడోత్సవం లక్షన్నర మంది భక్తులతో జరిగింది. అక్టోబర్‌నెలలో జరిగే బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారని టిటిడి ఉన్నతాధికారులు అంచనా వేస్తున్నారు. బ్రహ్మోత్సవాల రోజుల్లో కేవలం 5.47 లక్షల మందే శ్రీవారిని దర్శించుకున్నారు. హుండీ కానుకలు 24.22 కోట్లుగానే వచ్చింది. సాధారణ రోజుల్లో వలెనే భక్తులు రావడం, కానుకలు వచ్చాయన్నది టిటిడి అధికారిక లెక్కలే చెబుతున్నాయి. అలానే తిరుమలలో పుష్పాలంకరణ, విద్యుత్ దీపాలంకరణ సైతం పేలవంగానే ఉందని భక్తులు పెదవి విరవడం గమనార్హం.

సాదాసీదాగా 'సాలకట్ల బ్రహ్మోత్సవాలు'

బ్రహ్మోత్సవాల వివరాలు...

శ్రీవారిని దర్శించుకున్న భక్తులు	5.47 లక్షలు
గరుడసేవలో	దాదాపు 2 లక్షలు
లడ్డూలు బఫర్ స్టాక్	రోజుకు 8 లక్షలు
విక్రయించిన లడ్డూలు	30.22 లక్షలు
హుండీ కానుకలు	రూ.24.22 కోట్లు
విజిలెన్స్, పోలీసు బందోబస్తు	5వేల మంది
చిన్నపిల్లలు తప్పిపోకుండా	6వేల చైల్డ్ ట్యాగ్‌లు
తలనీలాలు ఇచ్చిన భక్తుల సంఖ్య	2.07 లక్షలు
గదుల కేటాయింపు ఆదాయం	రూ.1.69 కోట్లు
గదుల ఆక్యుపెన్సీ	80శాతం
అల్పాహారం, భోజనాలు	16.28 లక్షలు
పారిశుధ్య సిబ్బంది	3వేల మంది

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఈనెల 18-25 తేదీల్లో సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరిగాయి. 5.47 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. తొలిరోజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. తిరుపతిలో శ్రీనివాససేతు, రెండు హాస్టల్ బ్లాక్‌లను ప్రారంభించారు. అలాగే వడమాలపేట మండలం పాదిరేడు గ్రామ సమీపంలో 3,518 మంది టిటిడి ఉద్యోగులకు ఇంటిస్థల పట్టాలను పంపిణీ చేశారు. తిరుమలలో దాతల సహకారంతో రూ.20 కోట్లతో నిర్మించిన వకుళమాత నిలయం విశ్రాంతి గృహాన్ని, రూ.11.50 కోట్లతో నిర్మించిన శ్రీరచన విశ్రాంతి గృహాన్ని ప్రారంభించారు.

టిటిడి హిందూ ధార్మిక ప్రాజెక్టులు

హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఒడిశా, మహారాష్ట్ర, జార్ఖండ్, గుజరాత్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్, రాజస్థాన్ కలిపి 12 రాష్ట్రాల నుండి వచ్చిన 152 కళాబందాల్లో 3,710 మంది కళాకారులు 52 కళారూపాలను ప్రదర్శించారు. వాహన సేవలతో పాటు తిరుమల, తిరుపతిలో ప్రదర్శించిన కళాకతులు విశేషంగా అకట్టుకున్నాయి. భక్తులు ఎంతో సంతోషించారు.

ఉద్యానవన విభాగం :

శ్రీవారి ఆలయంతో పాటు పలు కూడళ్ళు, అతిథి గహాల వద్ద శోభాయమానంగా పుష్పాల అలంకరణలు, పుష్పప్రదర్శన. 45 టన్నులు పుష్పాలు, 3 లక్షల కట్ ఫ్లవర్స్, 75 వేల సీజనల్ ఫ్లవర్స్ వినియోగం.

ఎపిఎస్ఆర్‌టిసి : తిరుపతి నుంచి తిరుమలకు 13,352 ట్రిప్పుల్లో 3.25 లక్షల మంది భక్తులను చేరవేశాయి. తిరుమల నుంచి తిరుపతికి 12,977 ట్రిప్పుల్లో 3.69 లక్షల మంది భక్తులను చేరవేశాయి.గరుడసేవనాడు ఆర్‌టిసి బస్సులు తిరుపతి నుంచి తిరుమలకు 2491 ట్రిప్పుల్లో 73,460 మంది భక్తులను చేరవేశాయి. తిరుమల నుంచి తిరుపతికి 2400 ట్రిప్పుల్లో 56,491 మంది భక్తులను చేరవేశాయి.

కాణిపాకంలో శేషవస్త్రం సమర్పించిన టిటిడి జెఇఒ

ఇంతకీ..బస్సు దొంగ ఎవరు..?

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మరథం బస్సు చోరీ దేశవ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారింది. శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో లక్షలాది మంది భక్తుల నడుమ వేలాదిమంది భద్రతా సిబ్బంది మధ్య బస్సు మాయం కావడం అందరినీ ఆశ్చర్యం కలిగించే అంశం. టిటిడి రవాణా శాఖ నిర్లక్ష్యం పూర్తిస్థాయిలో ఉందని టిటిడిలో చర్చ నడుస్తోంది. అంత పెద్ద బస్సును ఎవరో గుర్తు తెలియని వ్యక్తి వచ్చి తీసుకెళ్లాడంటేనే తిరుమల భద్రత ఏమాత్రం ఉందో చెప్పకనే చెప్పవచ్చు. నెలరోజుల క్రితం బ్యాటరీ బైక్ చోరీ జరిగినపుడే అప్రమత్తమై ఉండి ఉంటే బస్సు దొంగతనం చేయడానికి సాహసించేవారు కాదన్నది వాస్తవం.

తిరుమల తిరుపతి దేవస్థానం రవాణా శాఖ పరిధిలో 12 ధర్మరథాలు ఉన్నాయి. 500 పైగా కారులు ఉన్నాయి. లారీలు వంద పైనే ఉన్నాయి. 600మంది పైగా డ్రైవర్లు ఉన్నారు. ఇందుకోసం తిరుమల, తిరుపతిలో ప్రత్యేకించి గ్యారేజీలు ఉన్నాయి. వీటిని పర్యవేక్షించేందుకు జిఎం స్థాయి అధికారి తిరుపతిలోనే ఉన్నారు. నెలరోజుల క్రితం ఓ బ్యాటరీ బైక్‌ను గుర్తు తెలియని వ్యక్తి తస్కరించినట్లు తెలుస్తోంది. అయితే ఆ దొంగను పట్టుకున్నారా? లేదా? అన్నది ఇప్పటికీ తేల్చే పరిస్థితి లేదు. వారం రోజుల క్రితం బ్యాటరీ కారును ఓ వ్యక్తి తస్కరించి కడప జిల్లా ఒంటిమిట్ట వద్ద ఛార్జింగ్ అయిపోవడంతో వదిలేసి వెళ్లిపోయాడు. అతనిని పట్టుకున్నామని,

టిటిడి రవాణా శాఖ నిర్లక్ష్యం

విచారించామని, పిచ్చోడని తేలడంతో వదిలేసినట్లు టిటిడి అధికార యంత్రాంగం చెబుతోంది. అయితే ఇది నమ్మశక్యంగా లేదు. తాజాగా ఆదివారం తెల్లవారుజామున 3.15 గంటలకు ఛార్జింగ్‌లో ఉన్న ఎలక్ట్రికల్ ధర్మరథాన్ని తిరుమల నుంచి కిందకు తెచ్చి నాయుడుపేట సమీపంలోని బెదురువాడ టెక్నో ఇళ్ల వద్ద వదిలేసి వెళ్లాడు. ఛార్జింగ్ ఇంకా 75 కిలోమీటర్లు వెళ్లేలా ఉంది. దాదాపు మూడు నాలుగు గంటల తరువాత నిద్ర మేల్కొన్న టిటిడి యంత్రాంగం జిపిఎస్ ట్యాగ్ ద్వారా గుర్తించి పట్టుకున్నారు. బస్సు తస్కరించిన వ్యక్తి పోలీసులకు దొరికినట్లుగా సమాచారం. పూర్తిస్థాయిలో విచారించి వరుస చోరీల వెనుక ఉన్న ముఠాను రాబట్టే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.

సెక్యూరిటీ వద్దనుకున్నారు

తిరుమల తిరుపతిలో ఔట్‌సోర్సింగ్ ద్వారా ప్రైవేట్ సెక్యూరిటీని పెట్టి వాహనాల రాకపోకలను రిజిష్టర్‌లో నమోదు చేసి పంపించేవారు. అయితే వీరికి జీతాలివ్వాల్సి వస్తుందని, అనవసర ఖర్చని 'పిసినారితనంగా' వ్యవహరించింది. రెండేళ్ల క్రితం సెక్యూరిటీ వ్యవస్థనే తీసేసింది. ప్రస్తుతం సెక్యూరిటీ లేకపోవడంతో ఎవరికివారే యమునాతీరే అన్న చందంగా టిటిడి రవాణా శాఖ తయారయ్యింది. టిటిడి ఉన్నతాధికారుల మధ్య సమన్వయ లోపం వల్లనూ తిరుమల భద్రత గాలికొదిలేశారని చర్చ నడుస్తోంది.

మచ్చలేని చంద్రుడిలా బాబొస్తాడు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి, యంత్రాంగం

జగన్ ప్రభుత్వ అక్రమ కేసుల కుట్రలను ఛేదించుకుని చంద్రబాబు మచ్చలేని చంద్రుడిలా బయటకు వస్తాడని టీడీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ భవనం వద్ద మంగళవారం జరిగిన ఆ పార్టీ తొట్టంబేడు మండల కార్యకర్తల రిలే నిరాహార దీక్షకు సుధీర్ రెడ్డి సంఘీభావం తెలియజేశారు. చంద్రబాబు అరెస్టు రాజకీయ కుట్రతోనే జరిగిందని ఆరోపించారు. ప్రజల్లో చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని వేధింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వాన్ని త్వరలోనే ఇంటికి పంపిస్తామని స్పష్టం చేశారు. గాలి మురళి నాయుడు, ఎస్సీవీ దిలీప్, పోతుంగుంట రాజేష్, బొల్లినేని జగన్నాధం నాయుడు, దసరధాచారి, చెంచయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులకు భయపడేది లేదు

పుత్తూరు టౌన్ : అక్రమ కేసులకు భయపడేది లేదని చిత్తూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు పులివర్తి నాని మండిపడ్డారు.

కొనసాగుతున్న టిడిపి నిరసనలు

యువగళం పాదయాత్ర వల్ల టిడిపికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసిపి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి వేధిస్తోందన్నారు. నారా లోకేష్‌ను ఇంతవరకూ నిర్మించని ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో నిందితుడుగా చేర్చడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో గంజి మాధవయ్య, చినబాబు, గాలి జీవరత్నంనాయుడు, డిజి ధరపాల్ పాల్గొన్నారు. బిసి సెల్ అధ్యక్షులు షణ్ముగంరెడ్డి ఆధ్వర్యంలో గ్రామదేవతర ఆరేటమ్మ తల్లి ఆలయంలో టిడిపి, జనసేన ఆధ్వర్యంలో 101 టెంకాయలు కొట్టి చంద్రబాబును విడుదల చేయాలని పూజలు చేశారు.

గూడూరులో... బాబుకు తోడుగా ఒక నియంతపై పోరాటం అంటూ టిడిపి కార్యాలయంలో చేస్తున్న రిలే దీక్ష 14వ రోజుకు చేరింది. పార్టీసభ్యులతో కలిసి పాశం సునీల్‌కుమార్ పాల్గొన్నారు. ఆధారాలు కోర్టులో పెట్టలేక విచారణ పేరుతో వాయిదాలు అడుగుతున్నారన్నారు. ఈ కార్యక్రంలో శీలం కిరణ్‌కుమార్, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, పులిమి శ్రీనివాసరావు, చెంచురామయ్య పాల్గొన్నారు.



దీక్షలకు బొజ్జల సుధీర్‌రెడ్డి సంఘీభావం

ఉండ్రాలయ్యా.. వీడ్కోలయ్యా..!

తిరుపతిలో వెయ్యికి పైగా విగ్రహాలు
చవితి వేడుకల వ్యయం రూ.3 కోట్లు పైనే
ఏడు రోజుల పాటు 'నిమజ్జన' వేడుకలు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

వినాయక చవితి. పడమట ప్రాంతాల్లో దీన్ని పిలారిపండగ, తూర్పు ప్రాంతంలో గణేశ జయంతి ఉత్సవాల పేరుతో నిర్వహిస్తుంటారు. వినాయక చవితి అందర్ని కలిపే పండగ. యువత పెద్ద సంఖ్యలో కేరింతల మధ్య జరుపుకునేది. ఈ ఏడాది వినాయకచవితికి కేవలం ఒక తిరుపతి నగరంలోనే 3కోట్ల రూపాయలకు పైగా విగ్రహాలను ఏర్పాటు చేసి, నిమజ్జనం చేయడం గమనార్హం.

బోలో గణేష మహారాజ్‌కు జై...గణపతి బొప్పా బోరియా... నినాదాలతో తిరుపతి ప్రాంతం గత ఏడు రోజులుగా పులకించి పోయింది. అందులోని సత్యప్రమాణాలకు నెలవైన వరసిద్ధి వినాయకుడు కొలువైన కాణిపాకం గల ఉమ్మడి జిల్లా కావడం. తూర్పున దక్షణ కైలాసంగా పేరుగడించిన శ్రీకాళహస్తి, దక్షణాన శ్రీపద్మావతి అమ్మవారి క్షేత్రం, ఉత్తరాన కలియుగ శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల ప్రాంతం సరిహద్దులగా గల తిరుపతి నగరం ఆద్యాత్మిక క్షేత్రంగా ఎదుగుతోంది. నగరంలో భక్తికి కొదవుండదు. దీంతో పండుగల్లో తొలిదైన వినాయక చవితిని ప్రతి ఒక్కరూ ధనిక, పేద, మద్యతరగతి తేడా లేకుండా జరుపుకుంటారు. ఈ ఏడాది నగరంలోని ప్రదాన కూడల్లో సుమారు 1050 విగ్రహాలు నెలకొల్పినట్లు అధికార లెక్కలు చెబుతున్నాయి. ఒక్కో ప్రాంతంలో 8 అడుగల నుంచి 20 అడుగుల ఎత్తు వరకు విగ్రహాలు ఏర్పాటు చేశారు. 8 అడుగల ఎత్తుగల విగ్రహం మార్కెట్‌లో 16వేల రూపాయలు ధర పలికింది. దీనికి అదనంగా చిన్న చిన్న సందుల్లో 5 నుంచి 6 అడుగుల ఎత్తుగల విగ్రహాలు మరో 500 వరకు ఏర్పాటు చేశారు. వీటి ధర 6 వేల నుంచి 8 వేల రూపాయల వరకు ఉంది. తిరుపతి, తిరుపతి రూరల్‌లో కలిసి సుమారు లక్షకుపైగా కుటుంబాలు చిన్న చితకా విగ్రహాలను ఇళ్లల్లో నెలకొల్పి వినాయక చవితిని నిర్వహించారు. ఈ విగ్రహాలన్ని పూజానంతరం అదే రోజు సాయంత్రం, మూడోవ రోజు, ఐదోవ రోజు, ఏడోవ రోజు, 9వ రోజు సమీపంలోని నీటి గుంటల్లో నిమజ్జనం చేశారు. కేవలం ఒక తిరుపతి నగరంలో ఏర్పాటు చేసిన బారీ విగ్రహాలు, చిన్నాచితక, ఇళ్లలోని చిన్న విగ్రహాల విలువ సుమారు 3కోట్ల రూపాయలకు పైచీలకు ఉంటుందని నిపుణులు అంచనా. వీటన్నిటిని తిరుపతిలోని వినాయకసాగర్,

బొమ్మలక్వార్టర్స్ ఎదురుగా ఉన్న చెరువు, వెంకటాపురం చెరువు, తిరుపతి పరిసరాల్లోని చెరువులు, నీటి గుంటల్లో నిమజ్జనం చేశారు. విగ్రహాల వద్ద అన్నదానం, ప్రతి రోజు ప్రసాదాల పంపిణీ, లడ్డులు ఏర్పాటు, ఉట్లోత్సవం, అరిటిమాన్లు, చెరుకులు, ఎలక్కాయలు, మారేడు, 21 రకాల పత్రులు, కొబ్బరి కాయలకు, కర్పూరం, ఆగరబత్తిలు, స్వీట్లు, కుడుములు, పాయసం, ఇతరాత్ర పూజ సామాగ్రిలకు కలిపి మరో 5 కోట్లకు పైగా వ్యయం అయుంటుందని అంచనా. ఇదంతా కూడా ప్రతి ఇంటి నుంచి చందా రూపంలో వసూళ్లుచేసిన సొమ్మే. పండగల్లో ప్రతి ఒకర్ని బాగస్వాములు చేయాలనే ఉద్దేశంతో ఈ కోవలో సొమ్మును వసూళ్ల చేసి నగరం మొత్తం వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఏడు రోజుల పాటు యువత ఉత్సాహంగా పండగను జరుపుకోవడం గమనార్హం.

జీఎస్‌టిపై బహిరంగ చర్చకు సిద్ధమా : కాంగ్రెస్

తిరుపతి(మంగళం): ఇటీవల నరేంద్ర మోడీ మధ్యప్రదేశ్లో బహిరంగ సభలో మాట్లాడుతూ అవినీతి గురించి ప్రస్తావించారని, దేశంలో మునుపెన్నడూ లేని విధంగా జీఎస్టీ విధానంలోనే విపరీతమైన అవినీతి జరుగుతోందని కేంద్ర మాజీ ఎంపీ చింతామోహన్ ఆరోపించారు. మంగళవారం తిరుపతి నగర పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో మాజీ ఎంపీ చింతామోహన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒకే దేశం ఒకే ఎలక్షన్ అనే బిజెపి పార్టీ ఒకే పన్ను విధానం ఎందుకు తీసుకురారు అని ప్రశ్నించారు. 3 వేల వస్తువులకు ఐదు స్లాబుల ద్వారా పన్నులను వసూలు చేస్తూ నెలకు 1.5 లక్షల కోట్ల రూపాయలను కేంద్రం సామాన్య మధ్యతరగతి ప్రజల నుండి వసూలు చేస్తూ ఉందన్నారు. నిత్యవసర ధరలు అదుపు చేయలేని కేంద్ర ప్రభుత్వం పేదవాడు ఆరోగ్యం బాగోలేక హాస్పిటల్ బెడ్ పై ఉన్నా కూడా జీఎస్టీ విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే దేశం ఒకే ఎలక్షన్ అనే బిజెపి పార్టీ 5, 8, 12, 15, 20, 28 శాతాలుగా పన్నుల వసూళ్లను చేయాలని ఏ ప్రతిపాదికన నిర్ణయించారో చెప్పాలన్నారు.

మంత్రి విశ్వరూప్‌ను కలిసిన సునీల్ చక్రవర్తి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పి.విశ్వరూప్‌ను రాష్ట్ర రవాణా శాఖ సభ్యులు ముత్తం శెట్టి సునీల్ చక్రవర్తి మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం కలిసి జ్ఞాపికను అందించారు. రాష్ట్ర రవాణా శాఖ అన్ని కార్యక్రమాల్లో విరివిగా పాల్గొంటూ రవాణా శాఖ అభివద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా సునీల్ చక్రవర్తికి మంత్రి సూచించారు.

వృత్తిపర సవాళ్లు పరిష్కారంపై అవగాహన

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె రాణి 'వ్యక్తిత్వ వికాసం వృత్తిపరమైన సవాళ్లు పరిష్కారం' అంశం పై మహిళా వర్సిటీ లా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సైకాలజిస్ట్ బి. రుక్మిణి మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో దశల మార్పు వస్తుందని, అదే క్రమం లో ఎన్నో ఆరోగ్య ,ఆర్థిక ,సామాజిక ,మానసిక సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందని వీటిని అధిగమించడానికి సంసిద్ధంగా ఉండాలన్నారు. ఇందుకు మంచి వ్యక్తిత్వం ఎంతో అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పలు మోటివేషన్ స్టోరీస్, వీడియోస్ చూపించారు. అంతేకాకుండా ప్రశ్నలకు సమాధానాలు రాయించి కొన్ని ఎక్సర్సైజెస్ చేయించారు. గ్రూప్ డిస్కషన్, వృత్తిపర సవాళ్లు, వాటి పరిష్కారాలను చర్చించి వివరించారు. చివరిగా పరిస్థితులను, సవాళ్లను చూసి ఆగిపోకుండా ముందుకు పోవాలని పట్టుదల, ఆత్మస్థైర్యం కలిగి ఉండాలన్నారు. వృత్తిపర నైపుణ్యాలను, మెలుకువలను కష్టపడే తత్వం, సానుకూల దృక్పథం, సమయపాలన అలవరుచుకోవాలని విద్యార్థినులకు సూచిం చారు. ఈ విధంగా వ్యక్తిత్వ వికాసం గురించి వివరిస్తూ విద్యార్థులు అందరూ వ్యక్తిగత, వృత్తి జీవితం విజయవంతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో లా డిపార్ట్మెంట్ హెడ్ మాధురి పరదే, ఉమెన్స్ స్టడీ సెంటర్ రీసెర్చ్ అసిస్టెంట్ ప్రీతి సహాయ సహకారాలు అందించారు.

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు

పరిమళించిన మానవత్వం

- అవయవాలు దానం
- సాయం అందించిన ప్రభుత్వం
- గ్రీన్ ఛానల్ ద్వారా తరలింపు
- గుండె తరలింపునకు హెలికాప్టర్ ఏర్పాటు
- ఐదుగురు జీవితాల్లో వెలుగులు నింపిన కృష్ణ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు బ్రెయిన్ డెడ్ కాగా.. అతని అవయవాలను దానం చేసేందుకు తల్లిదండ్రులు ముందుకు వచ్చి మానవత్వం చాటుకున్నారు. ఈ విషయాన్ని సీఎం జగన్ దృష్టికి రాగా వెంటనే స్పందించిన ఆయన ప్రత్యేక హెలికాప్టర్‌ను వారి కోసం ఏర్పాటు చేయించారు. చనిపోయిన వ్యక్తి గుండెను ఆ హెలికాప్టర్‌లో తిరుపతిలో పద్మావతి ఆసుపత్రికి తరలించారు. సీఎం జగన్ వెంటనే స్పందించి తీసుకున్న చొరవను అందరూ అభినందిస్తున్నారు.

అవయవాల తరలింపు కోసం గ్రీన్ ఛానల్..

గుంటూరుకు చెందిన కృష్ణ(19) యువకుడు రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ కావడంతో అతను చనిపోయినట్లు గుంటూరు పట్టణంలోని రమేష్ ఆసుపత్రి వైద్యులు ధ్రువీకరించారు. దీంతో అతని అవయవాలను దానం చేసేందుకు తల్లిదండ్రులు అంగీకరించారు. ఈ క్రమంలో మృతి చెందిన యువకుడి గుండెను తిరుపతి లోని శ్రీ పద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ కేర్ హాస్పిటల్‌కు తరలించారు. దీనికోసం ప్రభుత్వం గ్రీన్ ఛానల్‌ను ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సూచనల మేరకు హెలికాప్టరు ఏర్పాటు చేయడంతో వెంటనే మృతుని గుండెను తిరుపతికి హుటాహుటిన తీసుకెళ్లారు. ఇక విశాఖపట్నానికి లివర్, గుంటూరు, విజయవాడ ఆసుపత్రులకు కిడ్నీలను తరలించారు. కర్నూలు జిల్లాకు చెందిన వ్యక్తికి హార్ట్ ట్రాన్స్ ప్లాంట్ ఆపరేషన్‌ను తిరుపతి పద్మావతి ఆసుపత్రి వైద్యులు చేశారు.

ఎన్‌సీసీ శిక్షణతో బహుళ ప్రయోజనాలు: ప్రిన్సిపాల్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఎన్‌సిసి శిక్షణ పొందిన విద్యార్థులకు బహుళ ప్రయోజనాలు ఉంటాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. ఎన్‌సిసిలో ప్రవేశం పొందిన 69 మంది విద్యార్థులను మంగళవారం అభినందించారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు దేశ భక్తితో పాటు మంచి క్రమశిక్షణ, శారీరక మానసిక పరిపుష్టితో పాటు ఆలోచనా శక్తి పెరుగుతుందని నాయకత్వ లక్షణాలు అలవడుతాయని తెలిపారు. విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్లు ఉంటాయన్నారు. ఎన్‌సీసీ క్యాడెట్లుకు ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్, సీఆర్‌ఎఫ్‌ఎఫ్, బిఎస్‌ఎఫ్, పోలీస్ డిపార్టుమెంట్లలో అధిక ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ యం, శ్రీనివాసులు, సుబేదార్ బి. ప్రసాద్ 29 ఆంధ్రా బెటాలియన్, వెంకటేషన్, ఎన్ సి సి విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్‌సిసి సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు, అధికారులు

పౌష్టికాహారం ఎంతో శ్రేష్టం

ప్రజాశక్తి -కోట : పౌష్టికాహారం ఎంతో శ్రేష్టమైందని అంగన్‌వాడీ సిడిపిఓ మునికుమారి అన్నారు. కోట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని కేశవరం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవంను సిడిపిఓ ముని కుమారి అధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ మేరకు గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహారం ఆవశ్యకత గురించి వివరించారు. రక్తహీనత, పౌష్టికాహారం లోపం కలగకుండా వుండా లంటే మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్వాడీ సూపర్ వైజర్ కవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ కవిత,ఏ ఎన్ ఎమ్,స్కూల్ టీచర్,అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అంగన్‌వాడీ సిడిపిఓ మునికుమారి

రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: రైతులు వేసిన పంటకు తప్పని సరిగా పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఖాదర్ బాషా తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న వైయస్సార్ ఉచిత పంట బీమా, సున్నా వడ్డీ, పంట సేకరణ, పంట రుణాలు, పీఎం కిసాన్, ఇన్పుట్ సబ్సిడీ వంటి ప్రభుత్వ పథకాలు పొందాలంటే అర్హత గల ప్రతి రైతు స్థానిక రైతు భరోసా కేంద్రాలలో సెప్టెంబర్ 30వ తేదీ లోపు పంట నమోదు, ఈకేవైసీ చేసుకోవాలని ఏవో తెలిపారు. అర్హత గల రైతులు 368 మంది పీఎం కిసాన్ ఈ కేవైసీ చేసుకోవాల్సి ఉందన్నారు. 68 మంది రైతులు వారి బ్యాంక్ అకౌంట్ ను ఆధారుకు అనుసంధానం చేసుకోవాలని కోరారు.

ఎస్‌జిఎఫ్ ఏపీ క్రీడల పోటీలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక ఎస్‌ఆర్‌ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్‌జిఎఫ్ ఏపీ నగరి నియోజకవర్గ స్థాయి అండర్ 14 , అండర్ 17 బాల బాలికలకు యోగా, కోకో, అథ్లెటిక్స్ క్రీడల పోటీలు మంగళ వారం నిర్వహించారు. పుత్తూరు, నిండ్ర, వడ మాలపేట, నగరి, విజయపురం మండలాల నుంచి సుమారు 400 మంది క్రీడాకారు లు పాల్గొన్న ఈ కార్యక్రమానికి ఎస్‌ఆర్‌ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత అధ్యక్షత నిర్వహించారు. హాజరైన పుత్తూరు మండల విద్యాశాఖ అధికారులు తిరుమల రాజు , బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ క్రీడా కారులకు కొన్ని సూచన ప్రాయంగా మంచి క్రమశిక్షణ ఉంటే జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చుకోవచ్చున్నారు. క్రీడాకారులకు చదువు, క్రీడలు రెండు కళ్ల లాంటిదని నగరి నియోజకవర్గానికి రాష్ట్రస్థాయి గుర్తింపు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి వి సురేష్ బాబు, తిరుపతి జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎస్ బాబు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎన్ మణి, మండల కో ఆర్డినేటర్లు సిఎస్ నందకుమార్, గుర్రప్ప, సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్ రాజు, చెన్నకేశవులు పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా నాగేంద్ర, కేశవులు, మోహన్ బాబు, లక్ష్మీపతి, అరుణ, సునీత, స్వప్న, కవిత, గౌరీ సాని, గీతమ్మ, పాండ్యా, శంషుద్దీన్, సి.కె బాబు, సతీష్, గోవి, గంగరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌ఆర్‌ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత

పుట్టిన ఊరికి.. దేశానికి రుణపడి ఉండాలి

ప్రజాశక్తి -ఏర్పేడు: ఏర్పేడు మండలం ఎండి పుత్తూరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆజాదీ కా అమృత మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 'నా భూమి నా దేశం' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ కందాటి మోహన ప్రియ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయాన్నే జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలతో నివాళు లర్పించి పాఠశాల ఆవరణలో ర్యాలీ నిర్వహించి అనంతరం పాఠశాలలోని పిల్లల చేత గ్రామంలో వారి వారి ఇంటి చెత్త నుండి తెప్పించిన మట్టిని సేకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మనం జీవితంలో కన్న తల్లికి, సొంత ఊరికి, మన దేశానికి మన కోసమే ప్రాణాలు అర్పించిన త్యాగమూర్తులకు ఎప్పటికీ రుణపడి ఉండాలన్నారు. మనం వృద్ధిలో కొచ్చిన తర్వాత తల్లిదండ్రుల సేవ, సొంతూరి సేవ చేయాలని పిల్లలను కోరారు. ఈ కార్యక్రమంలో చివరగా పంచ ప్రాణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సునీత, ఉపాధ్యాయులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

పోషకాహారం సమతుల్య ఆహారంపై అవగాహన

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం ఎన్ఎస్ ఎస్ యూనిట్ 13 ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంగళం, తిరుపతిలో అవగాహన నిర్వ హిం చారు. స్కూల్ ఆఫ్ నర్సింగ్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు పోషకాహారం, సమతుల ఆహారం ప్రాముఖ్యతను ప్రదర్శించారు. కమ్యూనిటీ ఔట్రీచ్ లో భాగంగా మంగళం స్థానిక కమ్యూనిటీలో మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ డాక్టర్ బి. గంగా భవాని, ఎన్ఎస్ఎస్ యూనిట్ 13 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ డి.సుజాత కో–ఆర్డినేట్ చేశారు. ఈ కార్యక్రమంలో డి.ముని చంద్రిక, యు.సుహాసిని, కె.శశి పాల్గొన్నారు.

లెక్కలంటే భయం తొలగించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే..

ప్రజాశక్తి-పాకాల: చిన్నతనం నుండి విద్యార్థుల్లో గణితం పై భయం పోగొట్టాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని బాబ్జి అన్నారు. మండలంలోని దామలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంగళవారం పాకాల, చంద్రగిరి, రామచంద్రాపురం మండలాలకు చెందిన ఉపాధ్యాయుల సమావేశంలో బాబ్జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటి నుండి గణితం అంటే ఏదో భయంతో ఉంటారన్నారు. ఆ భయాన్ని పొగోట్టాలని, నిజానికి అర్థం చేసుకుంటే అన్ని విషయాలలో కెల్లా గణితం సులభంగా ఉంటుందన్నారు. ఒక పిల్లవాడికి గణితంలో కూడిక, తీసివేత, గుణకారం, భాగహారం వస్తే ఇంక అన్ని సులభంగా నేర్చుకోచ్చున్నారు. ఎంఇవో 2 లింగయ్య మాట్లాడుతూ ప్రతి మనిషికి జీవితంలో ఏదో ఒకటి లక్ష్యం ఉంటుందని దాన్ని నెరవేర్చుకొనే క్రమంలో ఎన్నో ఆటంకాలు ఎదురవుతాయని, వాటిని ఎదుర్కొని తమ కలలను సాధించుకోవాలన్నారు. నిరంతరం విద్యార్థులు రాసిన వర్క్ బుక్స్ ను చూడాలన్నారు. నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలు గురించి విద్యార్థులకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌సి ప్రధానోపాధ్యాయులు నాగరాజ, సంయుక్త కార్యదర్శులు విజయ్, మోహన్, రెడ్డెప్ప, వెంకట స్వామి, సిఆర్‌పిలు శ్రీనివాసులు, ముని కృష్ణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతున్న బాబ్జి

అమెరికా వర్సిటీతో ఎన్‌బికె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల అవగాహన ఒప్పందం

ప్రజాశక్తి -కోట : కోట మండలం విద్యానగర్ లోని స్థానిక ఎన్ బి కె ఆర్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో అమెరికా లోని ప్రముఖ విశ్వద్యాలయం యూనివర్శిటీ అఫ్ మసాచుసట్స్, దర్తమౌత్ తో విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించేందుకు అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా ఎన్ బి కె ఆర్ లో ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు ఐదు సంవత్సరాలలో బీటెక్ డిగ్రీతో పాటు అమెరికాలో ఎమ్ఎస్ పూర్తి చేసేందుకు అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అఫ్ మసాచుసట్స్ అసోసీవేటెడ్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి.టెస్ఫాయ్ మేరెసే, ఎన్ బి కె ఆర్ కళాశాల సంచాలకులు డాక్టర్ విజయకుమార్ రెడ్డి, అధ్యాపకుల సమక్షంలో వర్చువల్ గా ఈ అవగాహన ఒప్పందం పరస్పర మార్పిడి చేసుకున్నారు. ఈ సందర్భం గా డైరెక్టర్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం ఎన్ బి కె ఆర్ కళాశాలలో చదివే విద్యార్థులకు అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసం చేసేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దీని ద్వారా ఐదు సంవత్సరాల్లోనే విద్యార్థులు బి.టెక్ తో పాటు ఎమ్ ఎస్ డిగ్రీ పూర్తి చేయవచ్చున్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన ఎన్‌బికెఆర్ కళాశాల కరస్పాండెంట్ ఎన్.రామ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భం గా యూనివర్సిటీ అఫ్ మసాచుసట్స్ అసోసియేట్ ప్రోవెస్ట్ డాక్టర్ టెస్ఫాయ్ మీరెస్సి మాటాడుతూ ఎన్ బి కె ఆర్ కళాశాలలో చదివే విద్యార్థులకు ప్రపం చంలో అత్యున్నత విద్యాసంస్థలో చదివేందుకు ఇదొక మంచి సదవకాశం అని తెలిపారు. ఐదు సంవత్సరాల బీటెక్, ఎంఎస్ డిగ్రీ లకు అమెరికాలో గుర్తింపు ఉందని మంచి ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ఇది ఎంత గానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డీన్ డాక్టర్ వెండర్ గియనెస్ట్ మాట్లాడుతూ ఎన్.బి.కే.ఆర్. కళాశాల విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియో గిం చుకోవాలని కోరారు. మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ సి.హెచ్.ఆర్.విక్రమ్ కుమార్ మాట్లాడుతూ ఎం.ఓ.యు కుదర్చడానికి ఎంతో సహకరించిన మసాచుసట్స్ యూనివర్సి టీ లో పనిచేస్తున్న మన తెలుగు వాడైన ప్రొఫెసర్ విజయ చలివేంద్రకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవకాశం ద్వారా విద్యార్థులు అమెరికాలో ఎమ్మెస్ చేసేందుకు ఒక సంవత్సర వ్యయం సుమారు 15 నుంచి వరకు 20 లక్షల వరకు ఆదా చేసుకోవచ్చని చెప్పారు.

రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సాయం అందించాలి

ప్రజాశక్తి -గూడూరు : రైతుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎఐకెఎస్ రైతు సంఘం డివిజన్ నాయకులు జోగి శివకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా సహాయ పడుతోందని, అధికారుల ప్రకటనలు పత్రికలకే పరిమితం అయ్యాయని, ఇంతవరకు ఏ ఒక్క రైతుకూ న్యాయం జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా రైతులు అందరికీ అందించాలని, రుణమాఫీ బ్యాంకులో తీసుకున్న ప్రతి రైతుకి రుణమాఫీ చేయాలని, తూర్పుగూడూరు బసివినలకు 24 మందికి ఇచ్చిన సిజెఎఫ్ భూములు రద్దుచేసి 'డి' పట్టాలు మంజూరు చేయాలని కోరారు. 50 ఏళ్ల నిండిన రైతులను గుర్తించి నెలకు 5 వేలు రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ప్రతి రైతు కు బ్యాంకుల ద్వారా పంట రుణాలు ఇవ్వాలని, రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వా లని కోరారు. ప్రతి రైతుకు ఉచిత విద్యుత్తు ఇవ్వాలని, స్మార్ట్ మీటర్లు ను రద్దు చేయాలని కోరుతూ పలు డిమాండ్లతో సచివాలయం అడ్మినర్ వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బివి రమణయ్య ఎస్ సురేష్, అడపాల ప్రసాద్, బి నారాయణ, బి చంద్రయ్య, రైతులు బి యశోదమ్మ, ఎస్ నరసమ్మ, ఏ కోటేశ్వరి, కే ధనమ్మ , జీ వరలక్ష్మి పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న ఎఐకెఎస్ నాయకులు

ఎపిపిజి సెట్ -2023 సమస్యలపై స్పందించని అధికారులు: ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి - క్యాంపస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎపి పిజి సెట్‌లో ప్రతి సంవత్సరంలానే ఈ సంవత్సరం కూడా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నా అధికారులు స్పందించక పోవడం చాలా దారుణమని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర యూనివర్శిటీ విద్యార్థుల కన్వీనర్ ఎన్. మాధవ కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. పిజి సెట్ కి సంబంధించి సర్టిఫికెట్ అప్లోడ్, వెరిఫికేషన్, వెబ్ ఆప్షన్స్ ప్రక్రియలలో కొన్ని సాంకేతిక సమస్యలు, మరికొన్ని వ్యక్తిగతమైన తప్పిదాలు కారణంగా విద్యార్థులు పిజి సెట్ అధికారులు ఇచ్చిన హెల్ప్ డెస్క్, మెయిల్, ఫోన్ నెంబర్ లను రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు సంప్రదిస్తున్నా ఎటువంటి ప్రతి స్పందన అధికారుల నుండి లేదని వాపోయారు. సెట్ అధికారులు స్పందించకపోవడంతో ఉన్నత విద్యామండలి అధికారులను సంప్రదిస్తు న్నా వారి నుండి కూడా మౌనమే సమా ధానంగా వస్తోం దని బాధ్యతా యుతమైన అధికారులు స్పందించ కపోతే విద్యార్థులు భయాందో ళనలకు గురవుతున్నారని పేర్కొన్నారు. రిజిస్ట్రేష న్, వెబ్ ఆప్షన్స్ గడువు పొడిగించాలని ఉన్నత విద్యా మండలి అధికారులకి వినతిపత్రం ఆన్ లైన్ ద్వారా పంపామని అధికారులు స్పందించకపోతే అన్ని యూనివర్సిటీ లలో ప్రత్యక్ష ఆందోళనలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర యూనివర్శిటీ విద్యార్థుల కన్వీనర్ మాధవ కృష్ణ

డ్రాగెన్ ట్రెయిన్ ఎగ్జిబిషన్ ప్రాంతం పరిశీలన

'ప్రమాదపు అంచున డ్రాగెన్ ట్రెయిన్' వార్తకు స్పందన

ప్రజాశక్తి-వెంకటగిరి: వచ్చే నెల 4,5 తేదీల్లో నిర్వహించనున్న శ్రీపోలేరమ్మ జాతర సందర్భంగా చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన 'డ్రాగెన్ ట్రెయిన్ ప్రమాదపు అంచున ఏర్పాటు' అనే శీర్షికన ప్రజాశక్తిలో వచ్చిన కథనానికి అధికార యంత్రాంగం కదిలింది. మున్సిపల్ కమిషనర్ ఎగ్జిబిషన్ నిర్వాహకులకు నోటీసు ఇచ్చారు. గూడూరు డిఎస్‌పి సూర్యనారాయణరెడ్డి స్వయంగా ఎగ్జిబిషన్ ప్రాంతాన్ని పరిశీలించి స్థల యజమానుల, నిర్వాహకులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. డ్రాగెన్ ట్రెయిన్‌ను తొలగించే నిర్ణయం తీసుకోలేదని వెంకటగిరి ఎస్‌ఐ నరసింహా రావు తెలిపారు. ఈయన వెంట టిడ్కో అధికారి కోటేశ్వరరావు ఉన్నారు.

డ్రాగెన్ ట్రెయిన్ ఎగ్జిబిషన్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలి

ప్రజాశక్తి -ఏర్పేడు : సాంకేతిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకొని ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించాలని మండల విద్యాశాఖ అధికారి 2 దయాకర్ సూచించారు. ఏర్పేడు ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రాథమిక పాఠశాల సముదాయక సమావేశాలను మండల విద్యాశాఖ అధికారి 2 దయాకర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ నేటి కాలంలో అభివృద్ధి పథంలో దూసుకెళుతున్న మెరుగైన బోధన చేయాలని ప్రతి విద్యార్థికి తెలుగు, ఆంగ్లంలో చదవడం రాయడం రావాలని గణితంలో చతుర్విధ ప్రక్రియలు ప్రతి విద్యార్థికి తప్పకుండా రావాలని రానున్న పోటీ ప్రపంచంలో విద్యార్థి తట్టుకొని నిలబడాలంటే ప్రాథమిక విద్య పునాది అని విద్యార్థులకు నైపుణ్య బోధన అందించాలని ఆకాక్షించారు. మనబడి నాడు నేడు పనుల పురోగతి, మేరీ మట్టి మేరీ దేశ్ కార్యక్రమాల గురించి, బడి బయట పిల్లలను గుర్తించి పాఠశాలలో నమోదు చేయాలని పలు సూచనలు చేశారు. సమావేశంలో ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పేడు కోఆర్డినేటర్ శిరీష హాజరై ఎస్టీ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరయ్యేలా చూడాలని వారికి అవసరమైతే సహాయం చేయడానికి తతమ సంస్థ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఏర్పేడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీత, బండారుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మల్ కుమార్, విషయ నిపుణులు ఆదినారాయణ, సూర్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఇవో 2 దయాకర్

విశ్రాంత ఉద్యోగుల సంఘం

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జయరామ నాయుడు

ప్రజాశక్తి - పుత్తూరుటౌన్ : విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షుడిగా జయ రామ నాయుడు ఎంపికయ్యారు. ఈనెల 25వ తేదీన కాకినాడలో రాష్ట్ర కార్యవర్గానికి ఎన్నికలు జరిగాయని అధ్యక్షుడు భాస్కరరాజు తెలిపారు. ఈ ఎన్నికలలో రాష్ట్ర అధ్యక్షుడుగా శాస్త్రీ, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీనారాయణ, కోశాధికారిగా నాగరాజులతో పాటు 45 మంది కొత్త కార్యవర్గంలో ఎంపికయ్యారని తెలిపారు. ఇందులో తిరుపతి జిల్లా నుంచి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జయరామనాయుడు, కార్యదర్శిగా కుపా వరమ్మా, చిత్తూరు జిల్లా నుంచి సహాధ్యక్షులు గురు రాజారావు ఎంపిక య్యారన్నారు. జిల్లా నుంచి ఎంపికైన వారిని పుత్తూరు సంఘ నాయకులు గుణశేఖర రెడ్డి, యుగంధర్ రాజు, కుప్పయ్య, బాలసుబ్రహ్మణ్యం లు అభినందించారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-పాకాల: పాఠశాలలోని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరూ ఆరోగ్యంగా ఉండాలని స్కై లైన్ ఆక్స్ఫర్డ్ పాఠశాల కరస్పాండెంట్ పాలకూరి నాగేంద్ర అన్నారు. స్థానిక స్కై లైన్ ఆక్స్ఫర్డ్ పాఠశాల వారు ప్రపంచ స్థాయి వైద్యం అందించే విధంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆస్టర్ నారాయణాద్రి , వాసన్ కంటి ఆసుపత్రి సహకారంతో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రపంచ స్థాయి వైద్యం, అత్యుత్తమ వైద్య బృందం కలిగిన ఆస్టర్ నారాయణాద్రి , వాసన్ కంటి ఆసుపత్రి వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించామన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో పాఠశాలలోని విద్యార్థులు వారి తల్లిదండ్రులు సుమారు 100 మంది పాల్గొన్నారు. పాల్గొన్న వారికి కంటి పరీక్షలు, బ్లడ్ షుగర్, ఎత్తు బరువు, బీపీ, ఈసీజీ మొదలగు పరీక్షలు చేశారన్నారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఇంకా మరెన్నో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ఉపాధ్యాయురాలు డాల్ఫిన్, యాస్మిన్, చెస్కీ, నారాయణాద్రి, వాసన్ కంటి ఆసుపత్రి వైద్యులు, పాఠశా ల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

అండర్ 17 షటిల్ బాడ్మింటన్ పోటీల్లో గెలుపొందిన గూడూరు విద్యార్థినులు

అండర్ 17 రాష్ట్ర పోటీలకు ప్రాస్పరో విద్యార్థులు

గూడూరు క్రీడాకారుల విజయం

ప్రజాశక్తి -గూడూరు రూరల్: నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి వరకూ నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీ లలో అండర్ 17 షటిల్ బాడ్మిం టన్ బాలికల విభాగం లో గూడూరు ప్రాస్పరో స్కూల్ కు చెందిన లక్ష్మీ ప్రియ, అంషద్ ఫర్హీన్ జట్టు ఫైనల్స్ లో గెలుపొంది వైజాగ్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ప్రాస్పరో స్కూల్ డైరెక్టర్ దశరథ రామిరెడ్డి, ప్రిన్సిపల్ ఆంటోని, హెడ్డీ ఎరినా ఇండర్ స్టేడియం నిర్వాహకులు, కోచ్ హర్షవర్ధన్ రెడ్డి, వైజీఎస్బీఏ సభ్యులు ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

లాడ్జిలో యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: నిరుద్యోగ బాధతో యువకుడు హృదయ విదారకంగా ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం తిరుపతిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. తిరుపతి న్యూ మారుతి నగర్ లోని జెకె లేవు అపార్టు మెంటు లో నివసిస్తున్న గోపి కుమారుడు కిషోర్ (27) ఉన్నత చదువులు చదువుకున్నాడు. తన చదువుకు తగ్గ ఉద్యోగం రాలేదని ఆవేదనతో రేణిగుంట రోడ్డులోని ఓ ప్రైవేటు హోటల్లో మంగళవారం వేకువజామున ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. హోటల్ నిర్మల ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టంతో రుయాకు తరలించారు. మృతుడు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆత్మహత్య చేసుకున్న కిషోర్

ఆటో ఢీ కొని వ్యక్తికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : ఆటోఢీకొని వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన మంగళవారం మండలంలో చేసుకుంది. గూడూరు మండల పరిధిలోని తిప్పవర పాడు క్రాస్ రోడ్డు ప్రాంతంలో గూడూరుకు వెళుతున్న మోటార్ సైకిల్ ను వెనుక నుండి ఆటో ఢీకొంది. ఈ ప్రమాదంలో తిప్పవరపాడు ప్రాంతా నికి చెందిన రాజాకు తీవ్ర గాయాలయ్యాయి. రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో వాహన చోదకులు ఎవరూ స్పందిం చక పోవడం గమనార్హం. 108 అందుబాటులో లేకపోవడం, వాహనాలు నిలపకపోవడంతో క్షతగాత్రుని భార్య, కుమారుడు దీనంగా ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు అందరిని వేడుకోవడం కలచి వేస్తోంది. గంటసేపు నుండి ఏ ఆటో ఆపకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

గిరిజన యువకుడి మృతి పై విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు మండల పరిధిలోని మంగళపూరులో ఉన్న తోటలో గిరిజన యువకుడు మృతి చెందాడు. అతని మృతి పై అనుమానాలు ఉన్నాయని దీనిపై ఉన్నతా అధికారులు విచారణ చేపట్టాలని కాంగ్రెస్ నాయకులు పంటా శ్రీనివాసులు రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళపూరు ప్రాంతంలోని తోటలో అక్రమంగా మైనింగ్ నిర్వహిస్తూ విద్యుత్ తీగలు నిర్లక్ష్యంగా వదిలేయడంతో గిరిజనుడు మృతి చెంది ఉండొచ్చని మృతి పై అనేక అనుమానాలు ఉన్నాయని ఇకనైనా పోలీసులు స్పందించి విచారణ చేపట్టి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. తోట యజమానిపై కేసు నమోదు చేయాలన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరగని పక్షంలో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

మాతమ్మ గుడికి విరాళం

ప్రజాశక్తి- ఏర్పేడు: మండ లంలోని కొత్త వీరాపురం అరుంధతి వాడ మాత మ్మ గుడికి వైసిపి నాయ కులు 20 వేలు రూపాయలు విరాళంగా అందించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్య పు మధుసూదన్ రెడ్డి 2019 ఎలక్షన్లలో గెలవాలని వైసిపి నాయకులు సాహిద్ కరిముల్లా 20వేలు రూపాయలు సమర్పిస్తానని మొక్కు కున్నారు. ప్రస్తుతం గుడికి రూ.20వేలు విరాళంగా అందించారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏర్పేడు మండల వైసిపి ఇన్‌ఛార్జి కిషోర్ రెడ్డి, జడ్పిటిసి కావేరి తిరుమలయ్య, వైసిపి అధ్యక్షులు కూనాటి రమణయ్య యాదవ్, కో ఆప్షన్ మెంబర్ బత్తి శెట్టి, నాగార్జున రెడ్డి, మంచు సురేఖ, రాందాస్, భాస్కర్, యుగంధర్, ప్రభు, చిన్న, సుబ్రహ్మణ్యం, గుడి పెద్దలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గుడికి విరాళం అందిస్తున్న వైసిపి నాయకులు సాహిద్ కరీముల్లా

సంస్కృత విశ్వవిద్యాలయంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో రక్తదాన అమృత మహోత్సవంలో భాగంగా విశేషమైన మెగా బ్లడ్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ డైరెక్టర్, కులపతులు ప్రొఫెసర్ ఆర్వి కుమార్, విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ జిఎస్సార్ కృష్ణమూర్తి, సంస్కృత విశ్వవిద్యాలయంలోని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్ డాక్టర్ ఏ చందూలాల్, కార్యక్రమ నిర్వాహకులు ప్రోగ్రాం ఆఫీసర్ వి సేతురామ్, హెల్త్ సెంటర్ డాక్టర్లు బాలదత్తాత్రేయ, డాక్టర్ శ్వేత, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది మొదలైన వారందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విశ్వవిద్యాలయంలోని అధ్యాపకులు విశేషంగా విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని రక్త దానం చేశారు. దాదాపు 100 యూనిట్ల రక్తం విభిన్న గ్రూపులలో దానం చేశారు. విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు చల్లా వేంకటేశ్వర్ రక్తదానం చేశారు. విశ్వవిద్యాలయంలోని హెల్త్ సెంటర్ సిబ్బంది పరిపూర్ణ సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతమైంది. చివరిగా ఇందులో రక్త దానం చేసిన విద్యార్థిని విద్యార్థులకు, అధ్యాపకులకు కూడా మెమొంటో, పురస్కారాలు, ప్రమాణ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ముందు రక్తదానం ప్రతిజ్ఞతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ క్యాంప్ నిర్వహించిన డాక్టర్ బలి చక్రవర్తి, డాక్టర్ దక్షిణామూర్తి, డాక్టర్ ఆదన్న , డాక్టర్ జగన్మోహన్, డాక్టర్ ఎస్ వైష్ణవి, డాక్టర్ మేరీ సుజాత, డాక్టర్ రంగ రామానుజాచార్యులు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ బుల్లిదాస్, డాక్టర్ శివకుమార్, బి.రవికుమార్ మొదలైన వారు విశేషంగా పాల్గొని విజయవంతం చేశారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE OF TIRUPATI

O.S.No: 11/2023

Dandu Venkata Ramana Reddy and another ...Plaintiffs

Vs

M.Rajeswari and others ...Defendants

Suit summons and IA notices to the Defendant/Respondent No.6

D-6) D.Sailaja W/o D.Subramanyam D/o Late M.Radhakrishna, Door No.1-5/A, 3rd Cross, Kesavayana Gunta, Sai Nagar Gram Panchayath, Tirupati Rural Mandal and Tirupati District

Please take suit summons and IA notice in IA No.50/2023 that in the above suit/petition filed by the plaintiffs/petitioners against you are posted to 15-11-2023 for your appearance before the above court. If you got any objections, attend the above court on the above date at 10-30 a.m. and file the same. Failing which the matter will be decided exparte.

Hearing Date: 15-11-2023

D.JAYACHANDRA
Advocate, Tirupati

IN THE COURT OF THE X ADDITIONAL DISTRICT JUDGE :: TIRUPATI

I.A. No.208/22, O.S. No.236/16

M. Geetharani,W/o G.T. Kodandapani, Hindu, aged 36 years, D.No.11-62, S.V. Nagar, Muthyalareddipalli, Tirupati, Chittoor Dt., A.P. ...Petitioner/Plaintiff

Vs

Ontela Prabhakar, S/o O. Munikrishnaiah, Hindu, aged 45 years, D.No.19-45-5B-597, Bairagipatteda, Tirupati, Chittoor Dt., A.P. ...Respondent/Defendant

NOTICE TO RESPONDENT/DEFENDANT

Please take Notice that the above Interlocutary Petition to pass 'Final Decree' with respect to the Decree dated 17-12-2021 in the above Suit stood posted to 12-10-2023. Please attend before the above Hon'ble Court at 10.30 am on 12-10-2023 either through your Advocate or in person. Otherwise the matter will be decided ex-parte.

Hearing date : 12-10-2023.

A.MOHAN
Advocate, Tirupati. Cell: 9849236888

In The Court of the 10th Additional District Judge: Tirupati

O.E.P.No.65/2019, O.S.No: 49/2010

Vooka Vijayakumar ...D.Hr

Vs

B.Sathyanarana ...J.Dr

Sale Notice

పై దావా అమలు మనువు షెడ్యూలును, వాదిపరం డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు గాను, క్రింద కనబరచిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని 20.10.2023 తేదీన పై కనిన కోర్టు యందు ఉ॥ 10.30 గం॥ల నుండి సాయంత్రం 5.00 గం॥ల మధ్య బహిరంగ వేలము వేయుదురు. సదరు వేలంలో పాల్గొనదలచినవారు వేలం షెడ్యూలును, షరతులను పై కోర్టు యందు తెలుసుకొనవచ్చును.

వేలం తేది. 20.10.2023

Schedule: In chittoor District, Tirupati Sub-District, Tirupati urban Mandal, Tirupati Town, Municipal Ward No.10 in Tilak Road, TS No.3185, D.No.542, RCC builidng, along with doors, door frames, windows, celling, electricity service connection, wiring, bore well, motor pumpset etc., and other easement rights withing the following boundaries: **East:** Tilak Road, **West:** House of Ganapathi achary, **North:** R.K.Photo Studio, **South:** House of Kuppa Reddy.

D.Hr Value Rs. 1,00,00,000/-

Field Assistant Value Rs.1,00,00,000/-

(The above said property was attached in the above E.P. and the said attachment is not raised till date by any of the competent court. E.C for the above said property was filed for 38 years from 1-1-1983 to 5-12-2021, shows nil)

M.NAGARAJU
Advocate for The D.Hr, Tirupati